


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 100 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 16 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :100 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 16 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...
## మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్
- ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ
- లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే

వివరాలు 2లో..



## లోక్‌సభలో వైసీపీపై విమర్శల వర్షం కురిపించిన కేశినేని చిన్ని

- 17 మెడికల్ కాలేజీల హామీని నిలబెట్టుకోలేదని విమర్శ
- రూ.500 కోట్లతో రాజభవనం కట్టారని, ఆ డబ్బుతో కాలేజీలు కట్టొచ్చని వ్యాఖ్య
- పీపీపీకి, ప్రైవేటీకరణకు తేడా తెలియదా? అని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీల విషయంలో ప్రజలను, విద్యార్థులను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. నాలుగేళ్లలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని గొప్పలు చెప్పి, ఒక్కటి కూడా ప్రారంభించలేదని శివనాథ్ ఎండగట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వైద్య రంగం పూర్తిగా పతనమైందని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పీపీపీ మోడల్‌లో కాలేజీలు నిర్మిస్తుంటే, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. పీపీపీ మోడల్‌లో 100 శాతం ప్రభుత్వ నియంత్రణ, 50 శాతం ప్రభుత్వ కోటా సీట్లు ఉంటాయని, వైసీపీ నేతలకు పీపీపీకి ప్రైవేటీకరణకు తేడా కూడా తెలియకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు.వైసీపీ నాయకుడి

వివరాలు 2లో..



## ఇండిగో గందరగోళంపై పిల్... విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

- ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతోందని వెల్లడి
- పిటిషనర్‌ను హైకోర్టునే ఆశ్రయించాలని సూచించిన ధర్మాసనం
- విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పిల్
- పరిస్థితి చక్కబడుతోందని ప్రకటించిన ఇండిగో యాజమాన్యం

వివరాలు 2లో..

## తాడిపత్రిలో మళ్లీ రాజకీయ వేడి..
## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాల్

- కేతిరెడ్డి ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి
- అక్రమ నిర్మాణాలు నిరూపిస్తే కూల్చేందుకు సిద్ధమని ప్రకటన
- పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం ఇస్తామన్న జేసీ



**పెన్ పవర్ డెస్క్:**అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. భూకబ్జా ఆరోపణలపై పెద్దారెడ్డి చేసిన ఫిర్యాదుకు జేసీ ప్రభాకర్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. ఆరోపణలు చేయడం కాదు, దమ్ముంటే వచ్చి అక్రమ నిర్మాణాలు ఎక్కడున్నాయో నిరూపించాలని పెద్దారెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు.ఎర్ర కాలువ, రహదారి నిర్మాణంపై కేతిరెడ్డి పెద్దారెడ్డి రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. "ఎర్ర కాలువ, రోడ్డు కోసం స్థల యజమానులతో మాట్లాడి ఏడు మీటర్ల స్థలాన్ని పంచాయతీరాజ్‌కు అప్పగించాం. నిధులు లేకపోవడంతో ఆ పనిని ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేశారు. వారు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చారు. ఆ ప్రాంతంలోని భూమి మొత్తం ప్రైవేటు వ్యక్తులదే. వారే 20 మీటర్ల స్థలాన్ని రోడ్డు కోసం వదిలి ప్లాట్లు వేసుకున్నారు" అని జేసీ వివరించారు.
అయితే, ఇందులో అక్రమ ప్లాట్లు ఎక్కడున్నాయో పెద్దారెడ్డి వచ్చి నిరూపించాలని జేసీ డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ తమ కౌన్సిలర్లు ఉదయం పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తారని తెలిపారు. "పెద్దారెడ్డి వచ్చి ఏ నిర్మాణం అక్రమమని చూపిస్తే, దానిని కూల్చివేయడానికి నేను సిద్ధం" అని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

- నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడిన నేత వాజ్‌పేయి అని సత్యకుమార్ కితాబు
- మోదీ పాలనలో దేశంలో పెద్ద ఉగ్రదాడులు లేవని వ్యాఖ్య
- విశాఖ, అమరావతిలో త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టులు వస్తాయన్న మంత్రి

వివరాలు 2లో..



## తిరిగి వస్తా... భారత అభిమానులకు మెస్సీ హామీ... ముగిసిన గోట్ టూర్

- ఢిల్లీలో ఘనంగా ముగిసిన మెస్సీ భారత పర్యటన
- అరుణ్ జైట్లీ స్టేడియంను ముంచెత్తిన అభిమానులు
- భారత అభిమానుల ప్రేమకు మెస్సీ భావోద్వేగం
- తప్పకుండా మళ్లీ వస్తానని అభిమానులకు హామీ
- క్రికెట్ పెద్దలతో భేటీ.. టీ20 వరల్డ్ కప్ టికెట్ అందుకున్న మెస్సీ

వివరాలు 2లో..



## రఘురామ కేసు: విచారణకు హాజరైన ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్

- రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణకు హాజరైన సునీల్ కుమార్
- గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో సునీల్ కుమార్ విచారణ
- రెండో నోటీసుతో విచారణకు వచ్చిన సునీల్ కుమార్



**పెన్ పవర్ డెస్క్:**సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి నరసాపురం ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో హింసించారన్న కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా (ఏ1) ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి

వివరాలు 2లో..

## ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ.. దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

- రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సందర్శించిన చంద్రబాబు
- శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీతో ప్రత్యేకంగా సమావేశం
- ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ కార్యాలయం ఏర్పాటుపై కీలక చర్చలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగారెడ్డి జిల్లా చేగూరులోని ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, దాజీ ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.

వివరాలు 2లో..

## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..
## 100 విమానాల రద్దు

- 'తీవ్ర' స్థాయికి చేరిన వాయు నాణ్యత సూచీ
- వంద విమానాల రద్దు.. 300కి పైగా ఆలస్యం
- పలు రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్న వైనం
- నిర్మాణాలపై నిషేధం, ఆఫీసులకు వర్క్ ఫ్రమ్ హోమ్
- ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**పెన్ పవర్ డెస్క్:**దేశ రాజధాని ఢిల్లీని ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం 'తీవ్ర' స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ (AQI) ప్రమా దకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత (visibility) తగ్గింది. ఫలితంగా విమాన,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# జనసేనలో ఈ డేంజర్ సిగ్నల్స్ ను ఎవరైనా గమనించారా?

జనసేన ఒకరకంగా సైలెన్స్ గా ఉంది. క్యాడర్ నుంచి నేతల వరకూ అందరూ నోటికి తాళం వేసుకున్నట్లే కనిపిస్తుంది. ఎవరు ఏమనుకున్నా ఇంతకు ముందు కనిపించిన జోష్ నేడు జనసేనలో కనిపించకపోవడం ప్రతి ఒక్కరూ పసిగట్టే ఉంటారు. ఎందుకంటే గత రెండేళ్ల నుంచి నామినేటెడ్ పదవుల విషయంలోనూ, నియోజకవర్గాల్లో తమను టీడీపీ నేతలు పట్టించుకోకపోవడం ఈ సైలెన్స్ కు ముఖ్యకారణమని చెప్పాలి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై ప్రత్యర్థులు చేసే విమర్శలకు కూడా ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. గతంలో సోషల్ మీడియాలోనూ, వివిధ వేదికల ద్వారా పవన్ కల్యాణ్ పై ఈగవాలినా స్పందించే వారు నేడు పెదవి విప్పడానికి సిద్ధపడటం లేదు.

**అధినేత పై విమర్శలను కూడా...**

ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ గమనించి ఉండవచ్చు. గమనించినా పట్టించుకోకపోయి ఉండవచ్చు. నిన్న కాక మొన్న కోనసీమ కొబ్బరి విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు సీరియస్ గా స్పందించినా దానిని ఖండించడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ మినహా మరొక నేత ముందుకు రాలేదు. అందులోనూ కోనసీమ నుంచి ఎవరూ ఖండించకపోవడం కూడా గమనించాల్సిన విషయం. ఇక సోషల్ మీడియాలోనూ పవన్ కు అనుకూలంగా పెద్దగా పోస్టులు కనిపించడం లేదు. గతంలో ఇరగబడి పోస్టులు పెట్టి తమ అభిమాన నేతపై మాట పడనివ్వకుండా చేసిన వారు సయితం ఇప్పుడు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటం డేంజర్ సిగ్నల్స్ అని చెప్పాలి.

**నోరు, చేయి కదపకుండా...**

2024 ఎన్నికలకు ముందు.. తర్వాత జనసేనలో పరిస్థితులు మారిపోయాయి. పవన్ కల్యాణ్ తో పాటు ఇద్దరు మంత్రులను పక్కన పెడితే దాదాపు పద్దెనిమిది మంది శాసనసభ్యులున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. వారు కూడా నోరు మెదపడం లేదు. అలాగే కొందరు కరడు గట్టిన జనసేన క్యాడర్ గతంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా కనిపించేవారు. కానీ రెండేళ్ల నుంచి తమను పట్టించుకోకపోవడం, తమ గోడు వినేవారు పార్టీలో లేకపోవడంతో క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఒకరకమైన నైరాశ్యం అలుము కుంది. ఇప్పటికైనా ఈ సంకేతాలను పవన్ కల్యాణ్ గమనించి ఒకింత క్యాడర్ కు చేరువయ్యే కార్యక్రమాలను చేపట్టాలి. అలాగే వారికి భరోసా ఇచ్చేలా వారితో సమావేశమవ్వాలి. లేకుంటే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయని జనసేన నేతలే ఆందోళన చెందుతున్నారు.

# వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్ఫూర్తిగా తీసుకునే ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని పాలిస్తున్నారని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వాజ్‌పేయి వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, పాలనా శైలి మోదీకి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. నెల్లూరులో జరిగిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర' సభలో ఆయన ప్రసంగించారు. వాజ్‌పేయిని అత్యంత దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయన గొప్పతనాన్ని అర్థంచేసుకున్నానని సత్యకుమార్ చెప్పారు. 63 ఏళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా, బీజేపీ కేవలం రెండు సీట్లు గెలిచినప్పుడు కూడా ఆయన మనోస్థైర్యం కోల్పోలేదని గుర్తుచేశారు. "అపజయాన్ని అంగీకరించను, కాలం రాసిన రాతను మారుస్తా" అంటూ కవిత్వం ద్వారా ఆయన చూపిన ఆత్మవిశ్వాసమే బీజేపీకి కొత్త మార్గం వేసిందని తెలిపారు.

వాజ్‌పేయి వేసిన బాటలోనే నరేంద్ర మోదీ వంటి ఎందరో నేతలు ఎదిగారని, ఆయన స్ఫూర్తితోనే మోదీ దేశ ప్రధాని అయ్యారని సత్యకుమార్ కొనియాడారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే విశాఖపట్నం, అమరావతిలో మెట్రో రైలు ప్రాజెక్టులు రానున్నాయని మంత్రి ప్రకటించారు. రక్షణ, వ్యవసాయ రంగాల్లో వాజ్‌పేయి నాటిన విత్తనాలే నేడు ఫలాలు ఇస్తున్నాయని చెప్పారు. పాకిస్థాన్‌కు స్నేహహస్తం అందించినా కుట్రలు ఆపకపోవడంతో సమరానికి సిద్ధమై బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. గడచిన 11 ఏళ్ల మోదీ పాలనలో దేశంలో ఒక్క పెద్ద ఉగ్రదాడి కూడా జరగలేదని, సర్జికల్ స్ట్రైక్స్‌తో భారత్ తన సత్తా చాటిందని తెలిపారు.

# ఇండిగో గందరగోళంపై పిల్...
## విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఇటీవల నెలకొన్న తీవ్ర అంతరాయాలు, విమానాల రద్దుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ఈ అంశంపై ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తమ వాదనలు వినిపించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. న్యాయవాది నరేంద్ర మిశ్రా స్వయంగా ఈ పిల్‌ను దాఖలు చేశారు. ఇదే అంశంపై ఢిల్లీ హైకోర్టులో విచారణ కొనసాగుతోందని, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఒకే అంశంపై రెండు చోట్ల సమాంతర విచారణలు అవసరం లేదని పేర్కొంది. పిటిషనర్ తన వాదనలను ఢిల్లీ హైకోర్టులో వినిపించేందుకు అనుమతించాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఇటీవల ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో రద్దు కావడం, ఆలస్యం అవ్వడంతో ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషనర్ తన పిల్‌లో ఆరోపించారు. వృద్ధులు, చిన్నారులతో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీళ్లు, సరైన వసతులు లేకుండా గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని

ఆర్టికల్ 21 (జీవించే హక్కు)కు భంగం కలిగించడమేనని వాదించారు. మరోవైపు ఈ అంశంపై విచారణ జరుపుతున్న ఢిల్లీ హైకోర్టు, లక్షలాది మంది ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసేలా పరిస్థితిని ఎందుకు దిగజార్చారని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ కేసు తదుపరి విచారణను జనవరి 22కి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. తమ కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి వస్తున్నాయని, ఈ నెల 12న 2,050 విమానాలు నడపగా కేవలం రెండు మాత్రమే రద్దయ్యాయని ఇండిగో ప్రకటించింది.

# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

- మొదటి పేజి తరువాయి

ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని '%వీవక్%' స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

# తిరిగి వస్తా... భారత అభిమానులకు మెస్సీ హామీ... ముగిసిన గోట్ టూర్

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటన ఘనంగా ముగిసింది. తన 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా సోమవారం మెస్సీ చివరిగా ఢిల్లీలో సందడి చేశాడు. రాజధానిలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఫుట్‌బాల్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అర్జెంటీనా జెర్సీలు, మెస్సీ ఫొటోలతో స్టేడియం మొత్తం నీలి సముద్రాన్ని తలపించింది. అభిమానుల కేరింతల మధ్య మెస్సీ తన పర్యటనకు మధురమైన ముగింపు పలికాడు. వాతావరణం అనుకూలించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం నాటికి మెస్సీ ఢిల్లీకి చేరుకున్నాడు. లీలా ప్యాలెస్ హోటల్‌లో బస చేసిన అనంతరం నేరుగా అరుణ్ జైట్లీ స్టేడియానికి బయలుదేరాడు. అప్పటికే వేలాది మంది అభిమానులు తమ ఆరాధ్య ఆటగాడి కోసం ఎదురుచూస్తున్నారు. సెలబ్రిటీ మెస్సీ ఆల్ స్టార్స్, మినర్వా మెస్సీ ఆల్ స్టార్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగినా, అందరి దృష్టి మెస్సీ కోసమే నిరీక్షించింది. ఈ మ్యాచ్‌లో మినర్వా అకాడమీ యువ ఆటగాళ్లు 6-0 తేడాతో సెలబ్రిటీ జట్టుపై ఘన విజయం సాధించారు. అభిమానుల నిరీక్షణ ఫలించింది. లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌తో కలిసి మెస్సీ మైదానంలోకి అడుగుపెట్టగానే స్టేడియం మొత్తం దద్దరిల్లింది. దాదాపు అరగంట పాటు మైదానంలో గడిపిన మెస్సీ, యువ ఆటగాళ్లతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడాడు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, బంతులను స్టాండ్స్‌లోకి కిక్ కొడుతూ వారిని ఉత్సాహపరిచాడు. ఈ కార్యక్రమంలో భారత ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భుటియా కూడా పాల్గొన్నాడు. అనంతరం మెస్సీ ఐసీసీ ఛైర్మన్ జై షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీలను కలిశాడు. ఈ సందర్భంగా జై షా భారత క్రికెట్ జట్టు జెర్సీని, ప్రత్యేకంగా సంతకం చేసిన బ్యాట్‌ను మెస్సీకి బహూకరించారు. రాబోయే టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన టికెట్‌ను కూడా అందజేశారు. చివరగా అభిమానులను ఉద్దేశించి మెస్సీ మాట్లాడాడు. "ఈ కొన్ని రోజులుగా భారత్‌లో మీరు

చూపించిన ప్రేమకు ధన్యవాదాలు. ఇది మాకు ఒక అద్భుతమైన అనుభవం. ఈ పర్యటన చాలా తక్కువ సమయం జరిగినా, మీ ప్రేమను ప్రత్యక్షంగా చూడటం నమ్మశక్యంగా లేదు. తప్పకుండా ఏదో ఒక రోజు తిరిగి వస్తాం. బహుశా ఒక మ్యాచ్ ఆడటానికి లేదా మరో సందర్భంలోనైనా సరే, మళ్లీ వస్తాం" అంటూ అభిమానులకు హామీ ఇచ్చాడు. ప్రయాణంలో ఆలస్యం కారణంగా మెస్సీ స్టేడియంలో తక్కువ సమయం గడిపినప్పటికీ, ఆ కొద్దిసేపటికే అభిమానులను ఆనందంలో ముంచెత్తి తన పర్యటనను చిరస్మరణీయం చేశాడు.

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..
## 100 విమానాల రద్దు

- మొదటి పేజి తరువాయి

రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమానాలు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు 90కి పైగా రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థలు ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు తమ విమాన సర్వీసుల వివరాలు తెలుసుకోవాలని కోరాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) కింద అత్యంత కఠినమైన స్టేజ్-IV ఆంక్షలను అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అన్ని రకాల నిర్మాణ, కూల్చివేత పనులపై నిషేధం విధించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో

50 శాతం సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు జారీ అయ్యాయి. 10వ తరగతి మినహా మిగిలిన తరగతులకు హైబ్రిడ్ విధానంలో క్లాసులు నిర్వహించాలని పాఠశాలలను ఆదేశించారు. మరోవైపు భారత వాతావరణ శాఖ (IMD) ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది.

# లోక్‌సభలో వైసీపీపై విమర్శల వర్షం కురిపించిన కేశినేని చిన్ని

- మొదటి పేజి తరువాయి

కోసం రూ.500 కోట్లతో రాజభవనం నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని శివనాథ్ ఆరోపించారు. ఆ డబ్బుతో రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిర్మించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

అలాగే, రాష్ట్రానికి సంబంధించిన ఇతర కీలక అంశాలను కూడా ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ భారతదేశంలో మెట్రో రైలు లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. విజయవాడ, విశాఖ నగరాలకు మెట్రో ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధికి అత్యవసరమని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఇవి దోహదపడతాయని తెలిపారు. యూరియా సబ్సిడీ కోసం కేంద్రం రూ.31,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తూ, ఏపీలో యూరియా సంక్షోభాన్ని పరిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దేశం 8.2 శాతం జీడీపీ వృద్ధి రేటును సాధించిందని కేశినేని శివనాథ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# రఘురామ కేసు: విచారణకు హాజరైన ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్

- మొదటి పేజి తరువాయి

అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. విజయనగరం ఎస్పీ దామోదర్ ఈ కేసులో విచారణాధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే సునీల్ కుమార్ విచారణ కొనసాగుతోంది. తొలుత డిసెంబర్ 4న విచారణకు రావాలని గత నెల 26న అధికారులు సునీల్ కుమార్‌కు తొలిసారి నోటీసులు జారీ చేశారు. అయితే, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాల రీత్యా తనకు గడువు కావాలని ఆయన కోరారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న అధికారులు, డిసెంబర్ 15న తప్పనిసరిగా హాజరుకావాలని ఈ నెల 6న రెండోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సునీల్ కుమార్ ఇవాళ గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణకు హాజరయ్యారు.

## ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ.. దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

- మొదటి పేజి తరువాయిఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై చంద్రబాబు దాజీతో సమాలోచనలు జరిపారు. కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ చేపడుతున్న కార్యక్రమాల గురించి దాజీ సీఎంకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణం, సుస్థిర వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణ వంటి అంశాలపై జరుగుతున్న కృషిని ఆయన చంద్రబాబుకు తెలిపారు. శాంతి వనంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో 1400 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరామచంద్ర మిషన్ ఈ శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌గా ఇది గుర్తింపు పొందింది. 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడి హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా 'కౌశలం' పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

# పోలీసులతో వైసీపీ నేత సీదిరి అప్పలరాజు వాగ్వాదం



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజుకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ ఘటనతో 'కోటి సంతకాల' కార్యక్రమం రసాభాసగా మారింది. వివరాల్లోకి వెళితే.. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ శ్రీకాకుళంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు మాజీ మంత్రి అప్పలరాజు పలాస నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీ వజ్రపుకొత్తూరు మండలం బెండి గేట్ వద్దకు చేరుకోగానే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, మాజీ మంత్రి అప్పలరాజుకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఒకరిపై ఒకరు తీవ్ర స్వరంతో మాట్లాడుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం ఏమిటని అప్పలరాజు ప్రశ్నించారు. ఈ వాగ్వాదంతో 'కోటి సంతకాల' కార్యక్రమం కొంతసేపు నిలిచిపోయింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

* గోపాలపట్నం, పెందుర్తిలో ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 15 :** గోపాలపట్నం మరియు పెందుర్తి ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు, అలాగే వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని వెస్ట్ ట్రాఫిక్ సీఐ కోట సురేష్ తెలిపారు. హెల్మెట్ ధరించని పక్షంలో మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం తగిన జరిమానాలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టం నివారించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, వాహనదారుల భద్రత కోసమే ఈ నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిబంధనపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వెస్ట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించబడుతున్నదని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు విరాట్ నగర్ వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించగా, వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ భద్రత కోసం, చట్టపరమైన సమస్యలు ఎదుర్కొనకుండా ఉండేందుకు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ పోలీసులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకే ప్రభుత్వ దృష్టి

* విశాఖలో సరస్ ఎక్సిబిషన్ ప్రారంభం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 15 :** రాష్ట్రంలోని ప్రతి మహిళ సంపన్నురాలిగా మారాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత దిశగా కీలక చర్యల్లో భాగంగా ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో ఒక క్లస్టర్‌ను, అలాగే రూ.10 కోట్ల వ్యయంతో కామన్ స్పెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకే 'సరస్' వంటి ఎగ్జిబిషన్లను ప్రభు త్వం ప్రోత్సహిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన సరస్ ఎక్సిబిషన్ ద్వారా రూ.12 కోట్ల వ్యాపారం జర గగా, విశాఖలో అంతకంటే ఎక్కువగా వ్యాపా రం జరిగేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

డీఆర్డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్%–% 2025 (సరస్ ఎక్సిబిషన్)ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జునతో కలిసి ప్రారంభించారు. అనంతరం వివిధ స్టాళ్లను సందర్శించి మహిళాలతో మాట్లాడారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడు తూ, చాలా సంవత్సరాల తర్వాత విశాఖలో సరస్ ఎక్సిబిషన్ నిర్వహించడం సంతోషంగా ఉంది. మహిళల ముఖాల్లో ఆనందం కనిపిస్తోం ది. మహిళా సంఘాల విజ్ఞప్తి మేరకే ఈ ఎగ్జిబి షన్ నిర్వహిస్తున్నాం. విజయనగరం తర్వాత ఇది రెండోది, మూడో ఎగ్జిబిషన్ గుంటూరులో నిర్వహిస్తాం. మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తూ స్వయం ఉపాధి అవకా శాలు పెంచుతున్నాం. వారి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. 'వన్ ఫ్యామిలీ %–% వన్ ఎంట్రప్రెన్యూర్' నినాదంతో మహిళలు ముందుకు రావాలి. ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది" అని చెప్పారు. కార్యక్రమానికి మద్దతిచ్చిన బ్యాంకులు, సీఎంఆర్, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని విశాఖలో నిర్వ హించడం గర్వంగా ఉంది. ఈ ఎగ్జిబిషన్‌లో 250 స్టాళ్లు ఏర్పాటు చేశాం. బ్యాంకులు, నాబార్డు సహకారం అందించాయి. ఉత్పత్తుల స్టాళ్లతో పాటు ఫుడ్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నాం. మహిళా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల ఆర్థిక స్వావలంబన సాధ్య మవుతుంది అని పేర్కొన్నారు.

తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపే తం చేయాలన్న దూరదృష్టితో చంద్రబాబు నా యుడు 1995లో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు. విశాఖలో 250 స్టాళ్లు ఏర్పాటు చేయ డం, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం హర్ష ణీయం. విజయనగరంలో రూ.12 కోట్ల వ్యాపా రం జరగగా, ఇక్కడ మరింత ఎక్కువ వ్యాపారం జరుగుతుందని ఆశిస్తున్నాను" అన్నారు.

ఈ సందర్భంగా వివిధ బ్యాంకర్లు, దాతలను అతిథుల చేతుల మీదుగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శ కులను అలరించాయి. కార్యక్రమంలో డీఆర్డీఏ ఈపిడీ లక్ష్మీపతి, యూసీడీ పీడీ సత్యవేణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బోనె మానస, డీపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్.15 పెన్ పవర్.** మండలంలో గల స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సర్వ శిక్ష అభియాన్ నిధులతో అదనపు తరగతి గదులు నూతనంగా నిర్మించనున్న భవనానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.ముఖ్య అతిథిగా పాలుగోన్నారు.ఈ మేరకు మ్మెల్యే మాట్లాడుతూ.బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,విద్యార్థినులకుమెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా.1 కోటి 20 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.ఈ భవనం ద్వారా విద్యార్థినుల చదువు మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి,రాష్ట్ర మహిళా కార్యదర్శి బిడ్డిక పద్మావతి,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి మాజీ ఎస్టీ జిల్లా మోర్చా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు,మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు,ఎంఈఓ చంద్రశేఖర్,పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజని,సర్వ శిక్ష అభియాన్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యాశాఖ సిబ్బంది,పాఠశాల సిబ్బంది,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "విశాఖ అభివృద్ధి - పేదల కన్నీళ్లతోనా,




* వారి కష్టాల పక్కన నిల్చునా?"
* 'నిత్యావసరాలు అమ్మేది మేమే నగర అభివృద్ధిలో మా చోటు ఎక్కడ?"
* జీవీఎంసీ చర్యలపై పేదల నిశ్శబ్ద ప్రశ్నలు

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 15 :** విశాఖపట్నంలో ఇటీవల జీవీఎంసీ చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు, రోడ్డు ఆక్రమణల నిర్మూలన చర్యల నేపథ్యంలో చిన్న వ్యాపారు లు, వీధి వ్యాపారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివిధ సంఘాలు వెల్లడిస్తు న్నాయి.నగర అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో రోడ్డు పక్కన, పాదచార మా ర్గాలపై ఆధారపడిన వేలాది కుటుంబాల జీవనో పాధి సంకటంలో పడిందని మానవ హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి.

పేదల జీవనోపాధిపై ప్రభావం వీధి వ్యాపారుల రక్షణ కోసం ఉన్న చట్టపరమైన నిబంధనలు పాటించకుండా, ముందస్తు సర్వేలు, సరైన నోటీసుల్లేకుండానే తొలగింపులు జరిగాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. రోడ్డు పక్కన చిన్న కిరాణా, టిఫిన్, పళ్లెం వంటి వి అమ్మే వ్యాపారులే తమ కుటుంబాల ఏకైక ఆదారమ ని, ఆకస్మిక చర్యలతో ఆదాయం పూర్తి గా ఆగిపోయిందని బాధితులు వివిధ వేదికల ద్వారా చెబుతున్నారు.

సమానత్వంపై ప్రజల సందేహాలు నగరంలో పెద్ద స్థాయి వ్యాపార సముదాయాలు, వాణిజ్య కాంప్లెక్స్ లలో జరుగుతున్న అనధికార నిర్మా ణాలపై అదే స్థాయిలో చర్యలు కని పించడం లేదని కొందరు పౌర సం ఘాలు ప్రశ్నిస్తున్నాయి. చిన్న వ్యాపారులపై కఠినంగా, శీఘ్రంగా చర్యలు తీసు కుంటూ, ప్రభావం ఎక్కువగా చూపే పెద్ద పరిమాణ అక్రమాలకు మాత్రం సడలింపు ఉండకూడదనే అభిప్రాయాన్ని మానవ హక్కుల సంస్థలు వెలిబుచ్చాయి.

చట్టం, న్యాయం, ప్రభుత్వ బాధ్యత వీధి వ్యాపా రుల జీవనోపాధి రక్షణ కోసం రూపొందించిన 2014 చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీలు, సర్వేలు, సర్టిఫికెట్లు వంటి ప్రక్రియలు కీలకమని న్యాయవర్గాలు గుర్తుచేస్తున్నాయి, అభివృద్ధి లక్ష్యాలు ఎంత ముఖ్యమో, అదే స్థాయిలో పేద ల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వం, స్థానిక సంస్థల బాధ్యత అని మానవ హక్కుల సంఘా లు సూచిస్తున్నాయి.

ప్రభుత్వానికి వినతి, సూచనలు,చిన్న వ్యాపా రుల కోసం స్పష్టమైన ప్రత్యామ్నాయ వేదికలు, గుర్తింపు కలిగిన వెండింగ్ జోన్లు, పునరావాస చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పౌర సంఘాలు కోరుతున్నాయి నగర రూపు మార్చే కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, అవి పేదల కన్నీళ్లతో కాకుండా, వారి భాగస్వామ్యం తో సాగాలని ప్రజల నిశ్శబ్ద ప్రశ్నల రూపంలో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భోగాపురంలో దేశానికే మైలురాయి

### తొలి ఏవియేషన్ ఏరోస్పేస్ డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీకి శ్రీకారం

**విశాఖ, పెన్ పవర్, డిసెంబర్ 15 :** దేశంలోనే తొలిసారిగా ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన సమగ్ర ఎడ్యు కేషన్ సిటీ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేయ నున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రా జెక్ట్' ను విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లో కేష్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.వేగంగా విస్తరిస్తున్న విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల సంఖ్య పెరుగు తున్న నేపథ్యంలో, ప్రయాణికుల రాకపోకలు 2030 నాటికి సుమారు 1,700 మిలియన్లకు చేరతాయని అంచనా. అలాగే ఏరోస్పేస్, డిఫె న్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాల ర్లకు పెరగనుంది.నైపుణ్య లోటును భర్తీ చేయ డమే లక్ష్యం విమానయాన రంగంలో అర్హత కలిగిన మానవ వనరుల కొరత దేశాన్ని తీవ్రంగా వేధిస్తోంది. ముఖ్యంగా పైలట్లు, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు విమాన భద్రతా నిపుణులు, ఏరోస్పేస్ డిజైనర్లు వంటి విభా గాల్లో గణనీయమైన లోటు ఉంది. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, యూ ఏ వి వ్యవస్థలు, స్పేస్ టెక్నా లజీ వంటి ఆధునిక కోర్సుల్లో నిపుణుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో ఏటా కేవలం 8 వేల మంది మాత్రమే ఏరోస్పేస్ ఇంజ నీర్లుగా బయటకు వస్తుండగా, ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5 శాతమే.దేశంలోనే తొలి సమగ్ర ఎడ్యుకేషన్ ఉ ఇన్నోవేషన్ హబ్ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో 160 ఎకరాల్లో నిర్మించనున్న ఎఏడి ఎడ్యుకేషన్ సిటీ, దేశం లోనే ఏవియేషన్ – ఏరోస్పేస్ – డిఫెన్స్ రంగాలకు అంకితమైన తొలి సమగ్ర విద్యా, ఆవిష్కరణ కేంద్రంగా నిలవనుంది. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవి ద్యాలయాలు ఇక్కడ తమ ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నా యి. అడ్వాన్స్డ్ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్లు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్, ప్రోటోటైపింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.




అలాగే విద్యార్థులు, పరిశోధకుల కోసం నివా సాలు, సామాజిక మౌలిక సదుపాయాలతో కూడిన స్వయం సమృద్ధి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు. నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ, జాతీయ విద్యా విధానం –2020, మేక్ ఇన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఒక జాతీయ సామర్థ్య వేదికగా పని చేయనుంది.

ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ మాత్ర మే కాకుండా, భారతదేశం మొత్తం ఏవియేషన్, ఏరోస్పేస్ విద్యా%–%ఇన్నోవేషన్ రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యంగా వెల్లడించింది.

# వైసీపీ హయాంలో కుంటుపడ్డ పాలనకు.. కూటమి ప్రభుత్వం గాడి వేసింది

### ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 15 :** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కుంటుపడ్డ పరిపాలనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా గాడిలో పెట్టిందని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు స్పష్టం చేశారు. ఈ రోజు విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం, గోపాలపట్నం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ పాలనలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని, పూర్తి చేశామని చెప్పడం పూర్తిగా అవాస్తవమని విమర్శించారు. వైసీపీ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన మెడికల్ కళాశాలలను పూర్తి చేయడానికే కూటమి ప్రభుత్వం పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ముందుకు వచ్చిందని తెలిపారు.

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే వైసీపీ పార్టీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతోందంటూ అసత్య ప్రచారం చేస్తోందని గణబాబు మండిపడ్డారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కళాశాలలను ఆధునిక సాంకేతికతతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇతర అవసరమైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతోనే పీపీపీ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విధానంలో 50 శాతం సీట్లు కన్వీనర్ కోటా ద్వారా విద్యార్థులకు అందిస్తామని, మిగిలిన సీట్లను కూడా ర్యాంక్ ఆధారంగా ప్రభుత్వ సీట్లుగానే కేటాయిస్తామని స్పష్టం చేశారు.

ఈ అంశాన్ని ఇంతగా రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడిన గణబాబు, పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు మొత్తం 220 అదనపు మెడికల్ సీట్లు పెరుగుతాయని తెలిపారు. ఇందులో 110 మెడికల్ సీట్లు పూర్తిగా ప్రభుత్వ (కన్వీనర్) కోటాలోనే అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఈ సమావేశంలో 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, బొడ్డేటి విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పాడేరులో జన సందోహంతో నిండిన ప్రజా ఉద్యమం ర్యాలీ

- స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు ప్రజలు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం పీపీపీ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి
- పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు




**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం ర్యాలీ పాడేరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలతో నిండుగా రెపరెపలాడుతూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో జన సందోహంతో మారుమ్రోగింది.

అల్లూరి జిల్లా, పాడేరు మరియు అరకు నియోజకవర్గాల నుంచి లక్ష మూడువేల మంది స్వచ్ఛందంగా చేసిన పత్రాలను జిల్లా కేంద్రాల నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి ప్రజా ఉద్యమ రథం ద్వార జెండా ఊపి ప్రారంభించిన, పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరజు, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,మాజీ శాసన సభ్యులు లిచెట్టి పాల్గుణ , కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , పలువురు నాయకులు పాల్గొని ప్రారంబించారు.

# అంగన్వాడి కార్యకర్తలకు టిడిపి ప్రభుత్వం మొబైల్ ఫోన్లు పంపిణీ




**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 15:**పారిశ్రామిక ప్రాంతం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మొబైల్ ఫోన్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు చేతులమీదుగా అందజేశారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. నీలవేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గంలో ఉన్న 113 అంగన్వాడీ కేంద్రాలకు, సుమారు 12,500 రూపాయల విలువ గల మొబైల్ ఫోన్ లను అంగన్వాడీ కార్యకర్తలకు అందజేయడం జరిగిందని తెలిపారు.. విధి నిర్వహణలు వీలుగా ఉండుటకు నాణ్యమైన మొబైలు రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలకు కూటమి ప్రభుత్వము ఎల్లప్పుడూ అండగా ఉంటాదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అంగనవాడి కేంద్రాలకు కావలసిన మౌలిక స్వస్థతలు అదే విధంగా అంగనవాడి కేంద్ర భవన నిర్మాణాలకు తాను నివేదిక తయారు చేసి సీఎం చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వ్రత మహోత్సవ ఆహ్వాన గోడ పత్రిక ఆవిష్కరణ

**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 15** డిసెంబర్ 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే ధనుర్మాస వేడుకలు అత్యంత ఘనంగా గరుడాద్రి కొండపై కొలువుదీరిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు ప్రజలందరిని ఆహ్వానం పలుకుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీదేవి ఆండాళ్ సమేత స్వయంభు వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, చైర్మన్ దొడ్డి రమణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు స్వామి ఎం భాస్కరాచార్యులుకరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 16వ తేదీ మంగళవారం ధనుర్మాసం ప్రారంభోత్సవ సందర్భంగా స్వామివారికి శ్రీ సుదర్శన నరసింహ హోమం తో ప్రారంభం అవుతుందని 17 తేదీ బుధవారం నుండి 14వ తేదీ జనవరి 2026 తేదీ బుధవారం వరకు స్వామివారికి సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం మంగళ స్నానం పంచామృత అభిషేకాలతో పాటు విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 30వ తేదీ మంగళవారం నుండి 3 జనవరి 2026 శనివారం వరకు ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామివారు ఉత్తరాద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనం ఇస్తారని చెప్పారు. 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి మహా పర్వదినం సందర్భంగా వేకువ జమున మూడు గంటల నుండి స్వామివారికి సేవా కాలం, తీర్థ గోష్టి వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం స్వామివారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న మిత్రుల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ మాత్ర కార్యక్రమంలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టనీ అప్పలరెడ్డి, పెంటకోట రాజు, సావిత్రమ్మ, నాగమణి, పద్మ, రమ మరియు ఆలయ సేవకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవికి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి



**పాడేరు , పెన్ పవర్, డిసెంబర్ 15:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్.అయన ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకై 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష గావించి చివరకు ప్రాణత్యాగం చేసిన మహనియుడు పొట్టి శ్రీరాములు వారు నిష్కలంక దేశభక్తికి, ఆమహనీయుని త్యాగఫలమే నేడు ఆంధ్రరాష్ట్ర అవతరణ, ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రప్రజలు ఆనందంతో సుఖ సంతోషాలతో ఉన్నమనీ కొనియాడారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో 58 అడుగుల పొట్టి శ్రీరాముల విగ్రహం తో పాటు స్మృతివనం ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమని అన్నారు.

కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్,ఇంచార్జి ఆర్ డి ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏ ఓప్రసాద్ రావు, వివిధ విభాగల సిబ్బంది తదితరులు పాల్గొని పొట్టి శ్రీరాములు ఫోటో కు పూలు వేసి నివాళులర్పించారు.

## ముంచంగిపుట్టులో సంబంధిత బూత్ కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లతో సమావేశమైన పరిశీలకుడు బుద్ధ జ్యోతి కిరణ్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలంలో మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో .సన్యాసమ్మ ఆధ్వర్యంలో సమావేశం లో పాల్గొన్న ఐ టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఏఎంసి డైరెక్టర్ బుద్ధ జ్యోతి కిరణ్ ముంచంగిపుట్టు మండలంలో సంబందించిన బూత్ కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లతో సమావేశమై బూత్ లో ఓటర్లు మరియు ఇన్ఫులెన్సర్స్ పై చర్చించడం జరిగింది ఆయొక్క బూత్ లలో పార్టీ పరిస్థితులుపై రిపోర్ట్ తీసుకుని పార్టీ అధిష్టానానికి పంపడం జరిగింది ఈ కార్యక్రమం లో బూత్ ఇంచార్జ్ లు దోయతి కొంతేరి, గిరిశంకర్ కిరిసాని, సీతారామ్ సాహు, నీలంబరం కిల్లో, పాంగి మల్లేశ్వరరావు, గుంటా సోమరాజు, కోరుకొండ చంద్రశేఖర్, కనిశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బ్యాటరీ దొంగతనాల ముఠాకు చెక్ పెట్టిన గాజువాక పోలీసులు

**వరుస దొంగతనాల నిందితుడు అరెస్ట్**




**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 15:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఆటో బ్యాటరీ దొంగతనాల కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. వరుసగా ఆటో బ్యాటరీలు, వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టుకుని, దొంగతనానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకర్ బ్రత బాగ్చి ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ కె. లతామాధురి ఐపీఎస్ ఆదేశాల మేరకు, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస రావు పర్యవేక్షణలో గాజువాక పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సై ఎ. మన్మధరావు సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు కేసు నేపథ్యం వివరాలు వెల్లడిస్తూ .2025 సంవత్సరం డిసెంబర్ 11 వ తారీకురాత్రి 9 గంటల నుండి 12వ తారీకు డిసెంబర్ నెల 2025 ఉదయం 6 గంటల మధ్యలో, న్యూ గాజువాక మార్కెట్ సమీపంలోని రోడ్డుపై పార్క్ చేసి ఉన్న ఒక ఆటో నుండి అమరాన్ కంపెనీకి చెందిన ఆటో బ్యాటరీ దొంగిలించబడింది.

ఈ ఘటనపై ఆటో యజమాని వైదేశి శివ కుమార్ వయసు 40 సంవత్సరాలు న్యూ గాజువాక మార్కెట్ సమీపం, బీసీ రోడ్డు నివాసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సి ఆర్ నెంబర్.544/2025 అండర్ సెక్షన్ 303(2) బిఎన్ఎస్ కింద కేసు నమోదు అయింది.

దర్యాప్తులో భాగంగా పోలీసులు జగ్గు జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించగా, గోధుమ రంగు స్కూటీపై వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంటాడి పట్టుకున్నారు.

తనిఖీలో అతని వద్ద ఉన్న గొనె సంచిలో రెండు ఆటో బ్యాటరీలు లభ్యమయ్యాయి. పట్టుబడిన నిందితుడు కండిపల్లి సతీష్ అలియాస్ అలియాస్ బొండాలు వయసు 25 సంవత్సరాలు , తండ్రి: దేవరాజ్, అని, నివాసం: దయాల్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం అని గుర్తించామన్నారు. విచారణలో నిందితుడు క్రింది నేరాలకు పాల్పడినట్లు స్వయంగా అంగీకరించాడని తెలిపారు.న్యూ గాజువాక మార్కెట్ ప్రాంతంలో ఆటో బ్యాటరీ దొంగతనం - క్రైమ్ నెంబర్.544/2025

మర్రిపాలెం ప్రాంతంలో ఆటో బ్యాటరీ దొంగతనం -ఎయిర్ పోర్ట్ పిఎస్ క్రైమ్ నెంబర్ 273/2025

గోపాలపట్నం ప్రాంతంలో స్కూటీ దొంగతనం - క్రైమ్ నెంబర్.349/2025 అమరాన్ఆటో బ్యాటరీ నలుపు రంగు, ఎరుపు రంగు ఆటో బ్యాటరీ కటింగ్ ప్లేయర్ తో నేరానికి ఉపయో ఉపయోగించారని , గోధుమ రంగు స్కూటీ ఏపీ 39 బి పి 1645 విద్యుత్తులను పట్టుకోవడం జరిగింది అన్నారు

నిందితుడిపై గతంలో పలు నేర కేసులు నమోదై ఉండటంతో పాటు, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించామన్నారు క్రైమ్ నెంబర్.544/2025 అండర్ సెక్షన్ 303(2) బిఎన్ఎస్ కింద నిందితుడిని అరెస్ట్ చేసి, తదుపరి న్యాయ ప్రక్రియ నిమిత్తం రిమాండ్కు పంపించారు.

కేసును సమర్థవంతంగా ఛేదించిన ఎస్సై ఎ. మన్మధరావు ని మరియు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

విశాఖపట్నం సిటీ పోలీసుల ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. వాహనాలను భద్రమైన ప్రాంతాల్లోనే పార్క్ చేయాలని. రాత్రి సమయంలో వాహనాలను ఒంటరిగా రోడ్డు పక్కన ఉంచవద్దని ఇంటి లోపల, బయట సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు ఫోన్ చేయాలని కోరారు పోలీసులు కేసును దురదగతిన చేదించడంతో పలు ప్రజా సంఘాలు, సామాన్య ప్రజలు ప్రశంసించారు.

## జాతీయస్థాయిలో నిర్వహించనున్న అష్టలక్ష్మి దర్శన్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాంకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇద్దరు ఎంపిక




**పాడేరు , పెన్ పవర్, డిసెంబర్ 15:** అస్సాం రాజధాని గౌహతిలో ఈనెల 16 నుంచి 28వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించనున్న అష్టలక్ష్మి దర్శన్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాము కు మన రాష్ట్రము నుంచి 20 మంది ఏయూ విద్యార్థులకు ఆహ్వానం అందింది. ఆ 20 మంది ఏయూ విద్యార్థులు కావడం గర్వకారణం., వీరంతా మన రాష్ట్రానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ను అక్కడ ప్రదర్శిస్తారు. ఈ 20 మందిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యు వెంకటేశ్వర్లు, ఎం దినేష్ కుమార్ ద్వితీయ సంవత్సరం బిఎస్సి గ్రూప్ చదువుతున్నారు. వీరిద్దరూ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్, పి కోటేశ్వరరావు, సీనియర్ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా సైక్లింగ్ అంబాసిడర్ గా గిరిజన బిడ్డకు ఆర్థిక సహాయం.

**సైక్లింగ్ లో మరింత మెరుగ్గా రాణించాలని పలు సూచనలు వచ్చిన**
**-జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 15 :** అరకు చలి ఉత్సవంలో భాగంగా ఈ ఏడాది జనవరి 31 నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో బోర్రా గుహలు నుండి అరకు వ్యాలీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ వరకు 36 కిలోమీటర్ల మేర నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన దొండపాడు గ్రామం, సుంకరమెట్ట పంచాయతీ, అరకు వ్యాలీ మండలానికి చెందిన గిరిజన బిడ్డ పిట్టలి అజయ్ ( 13 సంవత్సరాలు, గుమ్మకోట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల నందు ఏడవ తరగతి చదువుతున్న డు ) జిల్లా సైక్లింగ్ బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన పిట్టలి అజయ్ తన తండ్రి పిట్టలి లైభన్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయంతో మౌంటెన్ ట్రయల్ బైక్ కొనుక్కొని జిల్లాలో నలుమూలలా ఉన్నటువంటి కొత్త ట్రైల్ రూట్స్, ట్రాక్స్ బయట ప్రపంచానికి తెలియజేయాలని, జిల్లాలో సైక్లింగ్ ద్వారా పర్యాటకాన్ని ప్రమోట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వెంచర్ ఔ త్సాహిక విద్యార్థి బాటం తేజస్వరరావు పాల్గొన్నారు.




## సంస్థ ప్రతిష్టకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు- కాఫీ కొనుగోలు లక్ష్యంపై స్పష్టమైన ఆదేశాలు

- మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ గారు చింతపల్లి మండలంలో పర్యటిస్తూ సంస్థకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గిరిజన రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కాఫీ కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీసీసీ కాఫీ కొనుగోలు ధరలను ప్రకటిస్తూ, ఇవి గిరిజన కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చే నిర్ణయమని తెలిపారు. అలాగే మధ్యవర్తుల దోపిడీని పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

2025 - 26 జీసీసీ కాఫీ కొనుగోలు ధరలు:
అరబికా పార్చిమెంట్ - 450/- కిలోకు
అరబికా చెర్రీ - 270/- కిలోకు
రోబస్టా చెర్రీ - 170/- కిలోకు

అదే విధంగా కాఫీ 1175 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పని చేయాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం చింతపల్లి మండలం బురిడీ వీధి పరిధిలోని కాఫీ తోటలను పరిశీలించిన ఆయన, కాఫీ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

తదుపరి చింతపల్లి మండలంలోని జీసీసీ డివిజన్ ఆఫీస్తో పాటు గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ను పరిశీలించిన కిడారి శ్రావణ్ కుమార్ గారు, నిర్వహణ విధానాలు, సేవల నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీసీసీ సంస్థల పనితీరు మరింత మెరుగుపడి గిరిజనులకు ప్రత్యక్ష లాభం చేకూరేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, జీసీసీ హెడ్ ఆఫీస్ అధికారి శ్రీనివాస్, డివిజన్ మేనేజర్ సింహాచలం, జీసీసీ మేనేజర్ సుగుణదం, టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేభలో తరగతి గదిలో బోర్డును అందించిన పెసా ఉపాధ్యక్షుడు

- తరగతిగదిలో విద్యార్థులకు సొంత నిధులు కేటాయించి బోర్డు ఏర్పాటు.
- పెసా కమిటీ ఉపాధ్యక్షులు కొచ్చో గణపతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 15.**మండలంలో గల మాకవరం పంచాయతీ మేబ గ్రామంలో గల జిఈఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తరగతి గదిలో విద్య అభ్యాసనకై బ్లాక్ బోర్డును తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసినట్లు పెసా కమిటీ ఉపాధ్యక్షులు కొచ్చో గణపతి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో గల పాఠశాలలో బ్లాక్ బోర్డులు లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడానికి ఇబ్బందులు ఎదుర్కొనేవారని, వాటిని గమనించి తమ సొంత నిధులు కేటాయించి బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేశానన్నారు. గతంలో నాడు నేడు నిధులతో తరగతి గదిలో బోర్డు కేటాయించలేదని, వాటిపై కూడా సంబంధిత అధికారులు స్పందించాలని కోరారు. అయితే పాఠశాలలో బోర్డు ఏర్పాటు చేసే విషయంలో గ్రామ నాయుడు కొచ్చో భాస్కర్ ఎంతో మద్దతు ఇచ్చాడని తెలిపారు. గణపతి చేసిన పనులకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మౌనిక, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సీతారాం, వైస్ చైర్మన్ చలం, దశరథ్, నర్సు మూర్తి, గోవర్ధన్ దేవదాసు పాల్గొన్నారు.

# విరివిగా రక్తదాన శిబిరాలు...

* జిల్లా కలెక్టర్ ఆదేశం..



**పాడేరు పెన్ పవర్,డిసెంబర్ 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డుంబ్రి గూడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో తహసిల్దార్ త్రివేణి, ఎంపీడీవో ప్రేమ్ సాగర్,ఏ టి డబ్ల్యూ కూడా రమణ, అధ్యక్షతన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అహుత్సాహికులు యువతి యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గర్భిణీలు బాలింతలు సస్త్రసికిత్సలకు అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు మీరిచ్చిన రక్తం వారి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. విరివిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. తహసిల్దార్ సైతం రక్తదానం చేసి ఆమె దాతుత్వాన్ని చాటుకున్నారు. ఈ రక్తదాన శిబిరానికి 10 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కోశాధికారి పి సూర్యరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నాగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు డాక్టర్ రాఘవేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ తో మెరిసిన గిరి విద్యార్థులు

* అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు.
* బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ కరాటే మాస్టర్ కే సురేష్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 15.** గుంటూరు జిల్లా, చిలకలూరిపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ నేషనల్ లెవెల్ కరాటే కుంగుపు ఛాంపియన్షిప్ 2025లో ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయతీ, బొండపుట్టు గ్రామానికి చెందిన రుంజల సూర్య ప్రకాష్ బ్లాక్ బెల్ట్ సీనియర్ 55 కేజీల కట అండ్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ కరాటే మాస్టర్ కే సురేష్ సోమవారం తెలిపారు. అదేవిధంగా పెదబయలు మండలం జామీగూడా జి టి డబ్ల్యూ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న అదే గ్రామానికి చెందిన కిల్లో సతీష్ కుమార్ జూనియర్ విభాగంలో 35 కేజీల కట్టలో సిల్వర్ మెడల్ తో పాటు స్పారింగ్ లో గోల్డ్ మెడల్ సాధించడని తెలిపారు. అలాగే పాడేరుకు చెందిన సల్లంగి వెంకట ప్రసాద్ 55 కేజీల సీనియర్ బ్రౌన్ బెల్ట్ విభాగంలో కట్టలో గోల్డ్ మెడల్ సాధించారని, దీంతోపాటు స్పారింగ్ లో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు కరాటే మాస్టర్ సురేష్ తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

* కోటి సంతకాల వినతిపత్రాల భారీ ర్యాలీ వైసీపీ కేంద్ర కార్యాలయానికి తరలింపు



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 15 :**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయవద్దంటూ విశాఖ జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకా ల వినతిపత్రాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి భారీ ర్యాలీతో తరలించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి కదిరి బాబూరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, వెస్ట్ నియోజకవర్గం మల్ల విజయ ప్రసాద్, తూర్పు నియోజకవర్గం మొల్లి అప్పారావు, గాజువాక నియోజకవర్గం తిప్పల దేవన్ రెడ్డి, భీమిలి నియోజకవర్గం నుంచి చిన్న శ్రీను గారి ఆదేశాల మేరకు సిరమ్మ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ తదితరుల నేతృ త్వంలో ఈ సంతకాల ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు.భీమిలి నియోజకవర్గం నుంచి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆయన కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్ష ణలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు ర్యాలీలో పాల్గొన్నా రు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ఆరు నియోజక వర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల తో కలిసి మద్దిలపాలెంలోని తెలుగు తల్లి విగ్రహం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలు అపూర్వ స్పందన చూపారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పి పి పి విధానం సరైనది కాదని ప్రజలు తమ సంతకాల ద్వారా స్పష్టంగా నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండుల రవీంద్రబాబు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకట రామయ్య, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గొలగాని హరి వెంకట కుమారి-శ్రీనివాస మాజీ మేయర్,జీవీఎంసీ , జియాన్ శ్రీధర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గ, మండల, వార్డు, గ్రామ స్థాయి నాయకు లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైజాగ్ ( VIP రోడ్) లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 38వ షోరూమ్ శుభారంభం



ముఖ్య అతిథి సినీనటి కీర్తి సురేష్

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 15**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వినియోగదారులకు క్రిస్మస్, న్యూ ఇయర్ మరియు సంక్రాంతి పర్వదినాల సందర్భంగా వినూత్నమైన ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించే విధంగా డిసెంబర్ 15న ఆంధ్రప్రదేశ్, వైజాగ్, రామా టాకీస్ దగ్గర, %ఎఖ్రా% రోడ్‌లో తన 38వ షోరూమ్ ను శుభారంభం చేసింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్యే విశాఖపట్నం దక్షిణంబీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ఎమ్మెల్యే విశాఖపట్నం పశ్చిమంపీలా శ్రీనివాసరావు మేయర్ విశాఖపట్నంబీ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ ముఖ్య అతిథులుగా విచ్చేసి సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ షోరూమ్ అధినేతలను అభినందించారు.

సుప్రసిద్ధ సినీతార కీర్తి సురేష్ జ్యోతిని వెలిగించి షోరూమ్‌ను మంగళప్రదంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వైవిధ్యభరితమైన కలెక్షన్లతో పండుగ వాతావరణాన్ని ముందుగానే ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు.
ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా లి. డైరెక్టర్లు వైజాగ్‌లోని షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. కుటుంబంలోని అన్నితరాల వారి అభిరుచుల మేరకు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని పంచే విధంగా నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందజేయగలమని హామీ ఇచ్చారు.
సంస్థ ఛైర్‌పర్సన్, హోల్-టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు ఈ షోరూమ్ ద్వారా 38వ మైలురాయిని చేరుకోవడం తమకు ఆనందదాయకమని, వైజాగ్‌వాసుల అభిరుచుల్ని ప్రతిబింబించే వెరైటీలను అందించగలమని అన్నారు.
సంస్థ లిమేనేజింగ్ డైరెక్టర్ సీర్ల రాజమౌళి రాబోయే పర్వదినాలకు మరింత శోభనిచ్చే షాపింగ్ అనుభూతిని తమ సరికొత్త షోరూమ్ తప్పకుండా అందజేయగలదని హామీ ఇచ్చారు.
హోల్-టైం డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు తమ షోరూమ్‌లో క్రిస్మస్, న్యూ ఇయర్ మరియు సంక్రాంతి వేడుకలకు అనువైన అన్ని రకాల వెరైటీలు సిద్ధంగా ఉన్నాయన్నారు.
వైజాగ్‌లోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో సంప్రదాయం మొదలుకుని సరికొత్త ఫ్యాషన్లను మేళవిస్తూ, కుటుంబంలోని అన్ని తరాల వారినీ అలరించే విధంగా పండుగ చీరెలు, పట్టు వెరైటీలు, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఎత్నిక్ వేర్, ఇండో-వెస్ట్రన్ కేటగిరీలు కనువిందు చేస్తున్నాయి.
ఆంధ్రప్రదేశ్, వైజాగ్‌లోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నూతన షోరూమ్, సరికొత్త ఫ్యాషన్‌కు మైలురాయిగా నిలుస్తూ, షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుందని హామీ ఇస్తోంది. ఈ పండుగ సీజన్‌ను తమ నూతన స్టోర్‌తో ప్రారంభించాలని సంస్థ డైరెక్టర్లు వైజాగ్ పరిసర వాసులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేక్షన్ పై శిక్షణ



**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 15 :** మండలంలోని సచివాలయం సిబ్బందికి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేక్షన్ పై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.
మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో నేటి నుండి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేక్షన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాధారణ కుటుంబాల గురించి సమాచారాన్ని సేకరించడానికి నిర్వహించే సమగ్ర సర్వేక్షణ ఇది అని తెలిపారు. సామాజిక సంక్షేమం విధాన రూపకల్పన పరిపాలన ప్రయోజనాల కోసం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రభుత్వం లేదా పరిపాలన వర్గాలలో ఇది కుటుంబ జనాభా గణాంకాలు సామాజిక ఆర్థిక స్థితి ఆరోగ్యం విద్య ఇతర వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఈశ్వర ప్రసాద్ నెహ్రూ డిప్యూటీ ఎంపీడీవో, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

కోటి సంతకాల వినతిపత్రాల భారీ ర్యాలీ వైసీపీ కేంద్ర కార్యాలయానికి తరలింపు



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 15 :**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయవద్దంటూ విశాఖ జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకా ల వినతిపత్రాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి భారీ ర్యాలీతో తరలించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి కదిరి బాబూరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, వెస్ట్ నియోజకవర్గం మల్ల విజయ ప్రసాద్, తూర్పు నియోజకవర్గం మొల్లి అప్పారావు, గాజువాక నియోజకవర్గం తిప్పల దేవన్ రెడ్డి, భీమిలి నియోజకవర్గం నుంచి చిన్న శ్రీను గారి ఆదేశాల మేరకు సిరమ్మ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ తదితరుల నేతృ త్వంలో ఈ సంతకాల ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు.భీమిలి నియోజకవర్గం నుంచి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆయన కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్ష ణలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు ర్యాలీలో పాల్గొన్నా రు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ఆరు నియోజక వర్గాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల తో కలిసి మద్దిలపాలెంలోని తెలుగు తల్లి విగ్రహం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలు అపూర్వ స్పందన చూపారని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పి పి పి విధానం సరైనది కాదని ప్రజలు తమ సంతకాల ద్వారా స్పష్టంగా నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండుల రవీంద్రబాబు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకట రామయ్య, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గొలగాని హరి వెంకట కుమారి-శ్రీనివాస మాజీ మేయర్,జీవీఎంసీ , జియాన్ శ్రీధర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గ, మండల, వార్డు, గ్రామ స్థాయి నాయకు లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలకు డిజిటల్ బలం

ఉచిత 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 14 :**అంగన్వాడీ కేంద్రాల సేవలను మరింత సమర్థ వంతంగా రూపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కార్యక్రమంలో భా గంగా అంగన్వాడీ కార్యకర్తలకు ఉచితంగా 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. సౌత్ నియోజక వర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ తమ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో 90 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు మొత్తం రూ.12,500 విలువైన ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తు న్నట్లు తెలిపారు. పోషణ ట్రాకర్, బాల సంజీ విని వంటి ఆన్‌లైన్ సేవలను మరింత వేగంగా అమలు చేయడం, లబ్ధిదారుల నమోదు సుల భతరం చేయడం, ఆరు సంవత్సరాల లోపు పిల్లల గ్రోత్ మానిటరింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్మార్ట్ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని నిత్యం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సిడిపిఓ నీలిమ, సూపర్వై జర్లు వెన్నిసా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

* 41వ వార్డులో రూ.2.89 కోట్లతో
* శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 15 :**
విశాఖ నగరంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోం దని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. సోమవారం 5వ జోన్ పరిధిలోని 41వ వార్డు, జ్ఞానాపురంలో సుమారు రూ.2.89 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్య క్రమాలకు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ లతో కలిసి మేయర్ శంకుస్థాపనలు చేశారు. అలాగే రూ.24.85 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన జీవీఎంసీ భవనాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. జ్ఞానాపురంలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.185.08 లక్షల వ్యయంతో హిందూ స్మశాన వాటిక వద్ద రక్షణ గోడలు, సీసీ కాలువలు, మురుగు దొడ్ల నిర్మా ణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కొండవీటి గడ్డ వీధి, పోస్టాఫీస్ పరిసర ప్రాంతాల్లో రూ.78.81 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చేపట్టను న్నట్లు చెప్పారు. ప్రతి వార్డును సమగ్రంగా అభి వృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మేయర్ స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు దక్షిణ నియోజకవర్గంలోని దాదాపు అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. జ్ఞానాపురంలో రూ.2.89 కోట్లతో చేపట్టిన ఈ పనులు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాయన్నారు. త్వరలో ఎండోమెంట్ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనతా బజార్, నెహ్రూ బజార్, పూర్ణ మార్కెట్, ఎస్ఎల్ కెనాల్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న మేయర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, కార్యదర్శులు, 41వ వార్డు కూటమి వార్డు అధ్యక్షుడు అంతోని శేఖర్, మధు, సంజీవరావు, కూటమి నేతలు శ్రీమతి సునీత, గవర రమణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరిలోవ ఎఫ్ ఆర్ యు లో ఉచిత కంటి వైద్య శిబిరం

**కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ అనిత**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 15:** ఆరిలోవ జీవీఎంసీ ఆసుపత్రి ఎఫ్ఆర్ యు లో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆరిలోవ ఎఫ్ ఆర్ యు డాక్టర్ అనిత,ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 107 మందికి వైద్య పరీక్షలు చేసుకోగా వారిలో 36 మందికి కంటి అద్దాలు అవసరమని, ఎనిమిది మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమన్నారు. మిగిలిన 16 మందిని తదుపరి సలహాల కోసం వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎఫ్ ఆర్ యు పరిసర ప్రాంతం ప్రజలు వైద్య సేవలు ఉపయోగించుకున్నారు.

# వైస్ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ - జెడ్పీ చైర్ పర్సన్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 15.**ముంచంగిపుట్టు మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, వైసిపి నేత గొల్లోరి దేవా కుటుంబానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. వివరాల్లోకెళ్శితే.. వైస్ ఎంపీపీ భాగ్యవతి అత్తయ్య, వైసీపీ నాయకులు గొల్లోరి దేవా వాళ్ళ మాతృమూర్తి రొద్దు ఆదివారం రాత్రీ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్పర్సన్ హుటాహుటిన వనుగుమ్మ గ్రామంలో చేరుకుని మృతి చెందిన రొద్దు య్నొక్క భౌతిక దేహాన్ని నివాళులర్పించి, కుటుంబానికి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేవా కుటుంబానికి పరామర్శించిన వారిలో వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసిపి నేతలు అరబీరు జగబంధు, మూర్తీ, కమల, దామోదరం, సన్యాసిరావు, తిరుపతి, దశరథ్ తదితరులు ఉన్నారు.

# జెడ్పీ నిధులతో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

- మరుగుదొడ్ల నిర్మాణానికి 10 లక్షలు జెడ్పీ నిధులు కేటాయింపు.
- ఉమ్మడివి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 15.**మండల కేంద్రంలో గల గిరిజన భవన్, అంబేద్కర్ పార్కులా వద్ద10 లక్షల సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర గారు సోమవారం శంకుస్థాపన చేశారు. గిరిజన భవన్ వద్ద 5లక్షలు, అంబేద్కర్ పార్కు వద్ద మరో 5లక్షలతో ఈ పనులు చేస్తున్నట్టు సుభద్ర తెలిపారు. తాను పదవీ భాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి గ్రామాల్లోకి మౌలిక వసుతుల కల్పనకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు అమే చెప్పారు. వాటిల్లో తాగు నీరు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, పల్లెల్లో మౌలిక వసతులు కల్పనకు అత్యధిక నిధులు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు గిరిజనుల ఆకాంక్షలు, వారి హక్కులు, వారి స్వేచ్ఛను కాపాడుకునేందుకు ఆదివాసీల కోరిక మేరకు గిరిజన భవన్ నిర్మాణం జరుగు తుందన్నారు. అందరికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలానే ఉద్దేశం అంబేద్కర్ పార్కు నిర్మాణం చేపట్టమన్నారు. ఇక్కడకు వచ్చే వారి అవసరాల మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేశామని చెప్పారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఆ కార్యక్రమాలు ఉంటాయని కూడా ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గిరిజన ఉద్యోగులు స్థానికులు పాల్గొన్నారు.

# జి సి సి కాఫీ కొనుగోలు లక్ష్యంపై స్పష్టమైన ఆదేశాలు

### మాజీ మంత్రి,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్15:**-చింతపల్లి మండలంలో జిసిసి సంస్థకు గిరిజన రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కాఫీ కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీసీసీ కాఫీ కొనుగోలు ధరలను ప్రకటిస్తూ, ఇవి గిరిజన కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చే నిర్ణయమని తెలిపారు.

అలాగే మధ్యవర్తుల దోపిడీని పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.2025-26 జీసీసీ కాఫీ కొనుగోలు ధరలు:

అరబికా పార్చ్మెంట్ 450/- కిలోకుఅరబికా చెర్రీ 270/- కిలోకురోబస్టా చెర్రీ 170/- కిలో కాఫీ 1175 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పని చేయాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం చింతపల్లి మండలం బురిడీ వీధి పరిధిలోని కాఫీ తోటలను పరిశీలించిన ఆయన, కాఫీ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చింతపల్లి మండలంలోని జీసీసీ డివిజన్ ఆఫీస్తో పాటు గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ను పరిశీలించిన కిడారి శ్రావణ్ కుమార్ , నిర్వహణ విధానాలు, సేవల నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీసీసీ సంస్థల పనితీరు మరింత మెరుగుపడి గిరిజనులకు ప్రత్యక్ష లాభం చేకూరేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, జీసీసీ హెడ్ ఆఫీస్ అధికారి శ్రీనివాస్, డివిజన్ మేనేజర్ సింహాచలం, జీసీసీ మేనేజర్ సుగుణదం, సర్పంచ్ పాండురంగ స్వామి,టీడీపీ మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు సల్లంగి లక్ష్మణరావు జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 50 ఫిర్యాదుల స్వీకరణ



**సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 15 :** స్థానిక అనకాపల్లి జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్లు ప్రజల నుంచి మొత్తం 50 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు అధికంగా నమోదవడం గమనార్హం.

ఫిర్యాదుల్లో ప్రధానంగా భూ తగాదాలు 34, కుటుంబ కలహాలు 2, మోసపూరిత వ్యవహారాలు 3, ఇతర సమస్యలు 11 వచ్చాయి. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫిర్యాదులపై వాస్తవాలను క్షుణ్ణంగా నిర్ధారించి, 7 రోజులలోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే చేపట్టిన చర్యలపై పూర్తి వివరాలతో నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.

తదుపరి ఫిర్యాదుదారులతో అధికారులు వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రజలకు వేగవంతమైన, న్యాయబద్ధమైన సేవలు అందించడమే పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, రమేష్తో పాటు ఇతర అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకి అనకాపల్లి జిల్లా పోలీసుల ఘన నివాళులు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 15 :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను ఆహుతి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగిన నివాళుల కార్యక్రమం భక్తి, గౌరవ వాతావరణంలో సాగింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడున్న అధికారులు, సిబ్బందితో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములరని కొనియాడారు. ఆయన త్యాగం ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైందని గుర్తు చేశారు.

మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆదర్శాలను జీవితాంతం ఆచరించిన గొప్ప వ్యక్తిత్వం శ్రీరాములదని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ వెంట నడిచి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జైలు శిక్షను కూడా అనుభవించారని తెలిపారు. అలాంటి మహనీయుడిని ఆయన వర్ధంతి రోజున స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు పరిపాలనాధికారి సి.హెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మి, ఎస్సై సురేష్ బాబు, ఇతర పోలీసు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.

# ఉపకారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**శృంగవరపుకోట, పెన్ పవర్, డిసెంబరు 15 :**ఖైదీల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ యమ్. బబిత తెలిపారు. శృంగవరపుకోట ఉపకారాగారాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న వసతి, భోజనం, ఆరోగ్య సేవలు తదితర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. వాటి నాణ్యతా ప్రమాణాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైల్లో ఉన్న ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, కేసుల పరిస్థితులపై సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి యమ్. బబిత మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రభుత్వం తరపున ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందని తెలిపారు. చట్టపరమైన సహాయం పొందేందుకు ఖైదీలు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని సూచించారు. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి డాక్టర్ ఏ.వి.కృష్ణ ప్రసాద్, శృంగవరపుకోట ఉపకారాగారం సూపరింటెండెంట్ ఎన్.సన్యాసినాయుడు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 15 :** విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుని జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన బెహరా భాస్కరరావు జీవీఎంసీ 91, 92 వార్డులలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా ఆయా వార్డులలో రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, రిటైనింగ్ వాల్స్ అవసరం, అలాగే కరెంటు స్తంభాలు మరియు వీధి దీపాల కొరత వంటి అంశాలపై వినతి పత్రాలను మేయర్‌కు అందజేశారు. ఈ సమస్యల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోందని ఆయన వివరించారు. ఈ వినతులను స్వీకరించిన మేయర్ పీలా శ్రీనివాసరావు సమస్యలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ధవళ మోహన్, ఇల్లపు సురేష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# జోన్8 ప్రజా ఫిర్యాదుల వేదికలో 22 ఫిర్యాదులు స్వీకరణ

**సత్వర పరిష్కారానికి అధికారులకు జెడ్‌సి శంకర్రావు ఆదేశాలు**



**వేపగుంట, పెన్ పవర్, డిసెంబర్ 15 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని జోన్ 8 వేపగుంట జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్)లో ఈరోజు మొత్తం 22 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వేదికను పర్యవేక్షించిన జోనల్ కమిషనర్ శంకర్రావు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

శాఖవారీగా వచ్చిన ఫిర్యాదులు..టౌన్ ప్లానింగ్ విభాగం 6, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (ఈఈ) 6, ఈఈ ఎలక్ట్రికల్ 2, వాటర్ సప్లై విభాగం ఏఈ2, ఏఎంహెచ్ఓ (ఆరోగ్య విభాగం) 2, ఏపీ డి 2, రెవెన్యూ విభాగం 2 ప్రజలు ప్రధానంగా అనధికార నిర్మాణాలు, రోడ్ల మరమ్మతులు, తాగు నీటి సరఫరా లోపాలు, డ్రైనేజీ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, పన్నుల వివాదాలు వంటి అంశాలను ప్రస్తావించినట్టు అధికారులు వెల్లడించారు.

**నిర్ణీత గడువులో పరిష్కారం-జోన్ కమిషనర్ ఆదేశాలు..**

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ జోనల్ కమిషనర్ శంకర్రావు, ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలో పరిష్కరించి, నివేదికను సమర్పించాలి. ప్రజలకు ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. వేదికలో పాల్గొన్న సంబంధిత విభాగాల అధికారులు ప్రజలకు స్పందిస్తూ, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఫిర్యాదుపై ఫీల్డ్ విజిట్లు నిర్వహించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సింహాచలం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తి




★ ఉత్తరద్వార దర్శనం ఉదయం 5.30 నుంచి 11 గంటల వరకే

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 15 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో 2025 డిసెంబర్ 30, మంగళవారం నిర్వహించనున్న పవిత్ర పుష్య శుద్ధ ఏకాదశి, వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక వైదిక కార్యక్రమాలు, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్ల వివరాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత వెల్లడించారు.

ప్రత్యేక వైదిక కార్యక్రమాలు..

ముక్కోటి ఏకాదశి రోజున వైదిక కార్యక్రమాలు తెల్లవారుజామున 1.00 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమవుతాయి. పర్వదినం సందర్భంగా సుమారు 40 వేల మందికి పైగా భక్తులు విచ్చేస్తారని దేవస్థానం అంచనా వేస్తోంది.

ఉత్తర ద్వార దర్శనం సమయాలు..

భక్తులకు ఉత్తర రాజగోపురం ద్వారా ఉత్తర ద్వార దర్శనం ఉదయం 5.30 గంటల నుంచి 11.00 గంటల వరకు మాత్రమే కల్పించబడుతుంది.

ఉదయం11.00 గంటలకు గ్రామ తిరువీధి..

మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 గంటల వరకు నివేదనం, పవళింపు కారణంగా దర్శనాలు నిలిపివేయబడతాయి. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మళ్లీ దర్శనాలు కొనసాగుతాయి. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనం ప్రారంభం నుంచి లఘు దర్శనం మాత్రమే అమలు చేయనున్నారు. ఆశీర్వచనాలు ఉండవు. నిత్య కల్యాణంతో సహా అన్ని ఆర్జిత సేవలను ఈ రోజున రద్దు చేశారు. క్యూ లైన్లను స్పష్టంగా విభజించి క్రమబద్ధీకరించారు.

భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు..

భక్తుల సౌకర్యార్థం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. మంచినీటి సరఫరా, ఆలయ ప్రాంగణం మరియు అన్ని క్యూ లైన్లలో 16కు పైగా పాయింట్ల వద్ద వాటర్ డ్రమ్ములు ఏర్పాటు. ప్రసాద వితరణ సుమారు 20 వేల మందికి సరిపడా పొంగలి, పులుసు ప్రసాదం పంపిణీకి అదనంగా మూడు కౌంటర్లు, పారిశుధ్యం మెట్ల మార్గం, క్యూ కాంప్లెక్స్, టాయిలెట్ల వద్ద ప్రత్యేక సిబ్బందితో పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ జరుగుతదని తెలిపారు.

భద్రత, సాంకేతిక ఏర్పాట్లు..

శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుంది. అన్ని క్యూ లైన్లపై షామియానాలు, తగిన లైటింగ్, విద్యుత్ దీపాలంకరణలు, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు వీక్షించేందుకు రిసెప్షన్, కళ్యాణం గ్రౌండ్‌లలో భారీ ఎల్‌ఈడి డిస్‌ప్లే స్క్రీన్‌లు ఏర్పాటు చేయనున్నారు. గోపాలపట్నం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతారు.

వివిధ శాఖల సమన్వయం..

ఆర్టీసీ డిసెంబర్ 29 రాత్రి 7.00 గంటల తర్వాత కొండపైకి బస్సుల రాక నిలిపివేసి, డిసెంబర్ 30 తెల్లవారుజామున 4.00 గంటల నుంచి తిరిగి బస్సులు నడుపుతారు వైద్య సౌకర్యాలు కొండపై సిబ్బంది, మందులతో కూడిన నాలుగు మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీసు ఒక అగ్నిమాపక వాహనం, సిబ్బంది అందుబాటులో ఉంటారు. భక్తుల రద్దీ నియంత్రణ కోసం దేవాదాయ శాఖ నుంచి సుమారు 50 మంది సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకువచ్చి, సేవా వాలంటీర్లను కూడా ప్రత్యేక విధులకు నియమించనున్నట్లు ఈఓ తెలిపారు.

ఈ ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో దేవాలయ ప్రధానార్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఏసీపీ (లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్) గోపాలపట్నం, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ సర్వీస్, ఆర్టీసీ, ఎక్సైజ్, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశిని భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా దర్శించుకునేలా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టామని దేవస్థానం అధికారులు తెలిపారు.

## శైవాగమ పండితునికి సత్కారం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో " భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సేవా సమితి వారి " ఆధ్వర్యంలో సత్య సాయి బాబా శతజయంతోత్సవాల్లో భాగంగా ఊబలంక సత్యసాయి మందిరములో ఆలమూరు వాస్తవ్యులు శైవాగమపండితులు ఉపన్యాస వాచస్పతి ప్రతిష్టాచార్య టి టి డి వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరి పండు గారికి సత్యసాయి సేవా సమితి వారు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతిని మన ధర్మాన్ని మనం కాపాడే ప్రయత్నం చేస్తూ మన భావితరాల వారికి తెలియజేయాల్సిన అవసరం నేటి తరానికి చెందిన మనందరిపై ఉందన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

★ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళులు
★ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్

**భీమవరం, నవంబర్ 14 (పెన్ పవర్ స్టేట్ బ్యూరో):** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతిని పురస్కరించుకుని, పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు గారు చేసిన ప్రాణత్యాగం దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన పట్టుదల, మనోనిబ్బరం, త్యాగస్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో నడవడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) శ్రీమతి ఇ. ఇందుమతి, జిల్లా ఐటీ కోర్ ఎస్సై శ్రీ ఎస్. రవికుమార్, ఆర్ఎస్సై శ్రీ కె. గోపికృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నరు

## సిద్ధార్థ నగర్ పార్క్ సమస్యల పరిష్కారానికి చర్యలు



ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ ,పెన్ పవర్, డిసెంబర్ 15:**కాకినాడ నగరంలోని సిద్ధార్థ నగర్ పార్క్‌లో నెలకొన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.సోమవారం ఉదయం డివిజన్ పర్యటనలో భాగంగా ఆయన ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డును సందర్శించి శానిటేషన్ నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ బై ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను గుర్తించిన కమిషనర్, తక్షణమే ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. రోడ్ మార్జిన్‌పై వ్యాపారాలు నిర్వహించడం సరికాదని హెచ్చరించారు.అనంతరం సిద్ధార్థ నగర్ పార్కును సందర్శించిన ఇంచార్జ్ కమిషనర్‌కు పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కడి సమస్యలను వివరించారు. పార్కు ప్రహరీ గోడకు రంగులు వేయాల్సిన అవసరం ఉందని, శానిటేషన్ నిర్వహణ మెరుగుపరచాలని, పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రి పూర్తిగా దెబ్బతిన్నందున కొత్త ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, డివిజన్ పర్యటనలో భాగంగా పార్కును పరిశీలించామని తెలిపారు. పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రహరీ గోడకు రంగులు స్వయంగా వేయడానికి కమిటీ సభ్యులు ముందుకు రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు.ఇదే తరహాలో నగరంలోని ఇతర ప్రాంతాల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ ప్రాంతాల పార్కుల అభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు.అనంతరం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన కమిషనర్ శానిటేషన్ పనులను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే సిద్ధార్థ నగర్ రోడ్ నంబర్%–%2లోని శ్రీ వంగా గీత విశ్వనాథ్ పార్కును సందర్శించి అక్కడ అసంపూర్తిగా నిలిచిన భవనాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి. రామారావు, సిద్ధార్థ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేక సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ అభ్యున్నతికి రాజా కృషి మరువలేం

వైద్యాధికారులు భవానీశంకర్, సాయికిషోర్, భాగ్యశ్రీ వెల్లడి

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**మండలంలోని పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభ్యున్నతికి, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ హెచ్ఈఓగా ఏవివి.రాజా అక్కుల అందించిన సేవలను మరువలేనివని రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్ వైద్యాధికారి పి,భవానీశంకర్, వైద్యాధికారులు డి,సాయికిషోర్, కె.భాగ్యశ్రీ అన్నారు.స్థానిక పీహెచ్‌సీలో హెచ్ఈఓగా పనిచేసి పదోన్నతిపై భీమవరం డిఎంహెచ్ఓ కార్యాలయానికి డిప్యూటీ డెమోగా వెళ్లిన రాజాకు సోమవారం ఘన సత్కారం జరిగింది. ఈసందర్భంగా పీహెచ్‌సీకి అందించిన సేవలను పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆకాక్షించారు. అనంతరం రాజా, ధనలక్ష్మి దంపతులకు దుశ్శాలువ కప్పి పూలమాలలు వేసి మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, సూపర్‌వైజర్ ముద్రగడ శ్రీనివాసరావు, ఫార్మాసిస్టు డి.సుగుణ లక్ష్మి, ఎస్ఎన్‌లు ఎన్ లక్ష్మీ, ఎం.సత్యవతి, లాబ్ టెక్నిషియన్ పి,రాజారమేష్‌కుమార్, హెల్త్



అసిస్టెంట్లు వి.సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, ఏవి కృష్ణారావు, వై.వెంకటేశ్వరరావు. ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి విరాళం అందించిన భక్తులు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 15:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. సోమవారం ఆలయ సన్నిధిలో వేకువజామున మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మి హోమం, అలంకార ఉత్సవం, సుప్రభాత సేవలను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.

అనంతరం స్వామివారి వసంత మండపంలో నిత్య కళ్యాణం, అష్టోత్తర పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కాకినాడ జిల్లా, కరప మండలం, పెనుగుదూరు గ్రామానికి చెందిన అనిశెట్టి భరతబాబు %–% నాగదుర్గ దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి రూ.53,902/– విరాళంగా సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

## గోపాలపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో నూతన తరగతి గదుల ప్రారంభం

★ అదనపు గదులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 15 :** గోపాలపట్నంలోని ప్రభుత్వ బాలికల మరియు బాలుర పాఠశాలల్లో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, సమగ్ర శిక్ష నిధుల ద్వారా సుమారు రూ. 44 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాలుగు అదనపు తరగతి గదులను ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రాధోపాధ్యాయురాలు స్వర్ణలత, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ నూతన తరగతి గదుల నిర్మాణానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అదనపు గదులు విద్యార్థుల బోధన, అభ్యాస ప్రక్రియకు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మజ్జూరి శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రసాదరావు, సూర్య ప్రతాప్, 92వ వార్డు ఇంచార్జి దాడి రమేష్ నాయుడు, 92వ వార్డు ప్రెసిడెంట్ కంపర ఆనంద్, కొల్లి అప్పారావు, మహమ్మద్ ఖలీల్, అనుష తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు మరియు విద్యార్థులు ఈ నూతన తరగతి గదుల ప్రారంభంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని అభినందించారు.

## ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం సహించం

★ నిర్ణీత గడువులోగా బాధితులకు న్యాయం జరగాలి
★ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్



**భీమవరం, నవంబర్ 15 (పెన్ పవర్ స్టేట్ బ్యూరో):**పోలీస్ స్టేషన్లకు వచ్చే సామాన్య ప్రజల సమస్యల పట్ల అధికారులు అత్యంత సున్నితంగా స్పందించాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు ఆదేశించారు.

సోమవారం భీమవరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం %–% పీజీఆర్ఎస్ / మీకోసం)" కార్యక్రమంలో ఎస్పీ గారు స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల నేపథ్యాన్ని తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 11 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు వంటి సివిల్ వివాదాలతో పాటు, సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, అధిక వడ్డీల వేధింపులు, ప్రేమ పేరుతో మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చినట్లు పేర్కొన్నారు.

ఎస్పీ గారు మాట్లాడుతూ%ో% ప్రజలు ఎంతో నమ్మకంతో పోలీస్ శాఖను ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాత్కాలిక ఉపశమనం కాకుండా, సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు.

ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎస్పీ గారు, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంసాద్ ఖేల్ మహోత్సవం లో యువత పాల్గొవాలి.

ఎంపీడీవో రాజ్ మనోహర్

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 15.** సంసాద్ ఖేల్ మహోత్సవ లో భాగంగా ఈనెల 17, 18 తేదీల్లో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి రాజ మనోహర్ తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు లో పదవ తరగతి విద్యను అభ్యసించే విద్యార్థులు అలాగే గ్రామాల్లో ఉన్న 15 నుండి 21 సంవత్సరంలో వయస్సు ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న క్రీడామైదానంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖో,ఖో , ఫుట్ బాల్, యోగ, బ్యాడ్మింటన్ తో పాటు బాలుర 800 మీటర్ల, బాలికల 400 మీటర్ల పరుగు పందెం, షార్ట్ పుట్, లాంగ్ జంప్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు తమ ఆధార్ కార్డుతో ఈనెల 18వ తేదీ లోపు స్థానిక పీడి అశోక్ ను సంప్రదించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలి అన్నారు. తదితర వివరాల కోసం 9440234389,8309112382 నంబర్లను సంప్రదించాలని ఎంపీడీవో సూచించారు.

# తిరుప్పావై ప్రతిధ్వనించే మాసం-నేటి నుంచి ధనుర్మాసం

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 15 :** సూర్యుడు నెలకు ఒక రాశి చొప్పున 12 నెలలు 12 రాశులలో సంచరిస్తాడు. ఆ విధంగా సూర్యుడు ధనుస్సు రాశిలో సంచరించే సమయాన్ని ధనుర్మాసము అని పిలుస్తారు. ధనుర్మాసము దక్షిణాయణంలో చివరి మాసము. ఈనెల 16వ తేదీ నుంచి ఉదయం 4:27 నిముషాలకు ప్రారంభమయ్యే ధనుర్మాసం జనవరి నెల రెండవ వారంలో ముగుస్తుంది. సూర్యుడు రాశిలో ప్రవేశించే సమయాన్ని సంక్రమణము అంటారు. సూర్యుడు జనవరి నెలలో మకర రాశిలో ప్రవేశిస్తాడు. సూర్యుడు సంచరించే పన్నెండు నెలలు కలిపి దేవతలకు ఒక సంవత్సరం. ఒక సంవత్సరాన్ని రెండు ఆయనములుగా విభజించారు. మొదటిది ఉత్తరాయణం, రెండవది దక్షిణాయనం. దక్షిణాయనం అంటే దేవతలకు రాత్రి, ఉత్తరాయణం అంటే దేవతలకు పగలు. దక్షిణాయణం అంటే రాత్రి వదలి పగలు ప్రవేశించే సమయం, ప్రాతఃకాలం వంటిది. మకర సంక్రాంతి రోజున, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించటంతో దక్షిణాయణం ముగిసి ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. విష్ణువు ఆరాధనకు అత్యంత పవిత్రమైన మాసం ధనుర్మాసం. ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును మధుసూదనుడిగా కొలుస్తారు. మొదటి పదిహేను రోజులు చక్రపొంగలి లేదా పులగం నైవేద్యంగా సమర్పిస్తారు. తదుపరి పదిహేను రోజులు దద్ధోజనం నైవేద్యంగా సమర్పిస్తారు. ధనుర్మాసంలో ప్రతీ ఇంటి ముందు సాయంత్రం రంగవల్లులు వేసి మరుసటి ఉదయం ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను రంగవల్లుల మధ్యలో ఉంచి పూజించడం ఆనవాయితీ. మధ్యలో ఉన్న పెద్ద గొబ్బెమ్మను మహాలక్ష్మిగాను చుట్టూ ఉన్న గొబ్బెమ్మలను గోపికలు గాను భావించి పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ కొలుస్తారు. ఈ విధంగా గొబ్బెమ్మలను పూజించడం వల్ల పెళ్లి కాని కన్యలకు త్వరగా మంచి భర్త లభించి వివాహమవుతుందని నమ్మకం. హరిదాసులు గుమ్మడికాయ వంటి గిన్నెను నెత్తిన పెట్టుకొని, హరి సంకీర్తనలతో ప్రతీరోజు ఉదయం ఇంటి ముందుకు రావటం ధనుర్మాసం ప్రత్యేకత. హరి సంకీర్తనలతో శ్రీ మహావిష్ణువు కటాక్షం లభిస్తుంది. భూమిని నెత్తిన పెట్టుకొని వచ్చిన సాక్షాత్తు శ్రీమహావిష్ణువుగా



హరిదాసును భావిస్తారు. ధనుర్మాసం అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది గోదాదేవి చేసిన తిరుప్పావై వ్రతం. ప్రతీరోజు వైష్ణవాలయాలలో సాధారణంగా చేసే సుప్రభాత సేవకి బదులుగా గోదాదేవి శ్రీరంగనాధుని స్తుతించిన తిరుప్పావై పాశురములతో విష్ణువుని అర్చించటం ఆనవాయితీ. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కొలువై ఉన్న తిరుమలలో కూడా సుప్రభాతం బదులుగా తిరుప్పావై పాశురములతో కలియుగ వెంకటేశ్వరుని అర్చిస్తారు. ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి కళ్యాణంతో ముగుస్తుంది. ఆండాళ్ లేదా గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్తవయస్సుకు వచ్చిన తరువాత గోదాదేవి, శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలని తలచింది. గోదాదేవి, శ్రీ రంగనాథుని వివాహమాడదలచి తిరుప్పావై వ్రతాన్ని ఆచరిస్తుంది. శ్రీరంగనాథుని రోజుకు ఒక గీతం చొప్పున ముప్పది గీతాలను రచించి స్తుతిస్తుంది. గోదాదేవి రచించిన గీతాలను పాశురాలు అంటారు. మొదటి అయిదు పాశురాలు ఉపోద్ఘాతం, తిరుప్పావై యొక్క ముఖ్యోద్దేశ్యాన్ని తెలియజేస్తాయి. తరువాతి పది పాశురాల్లో, గోదాదేవి చెలులతో కలిసి పూలను సేకరిస్తూ పల్లె వాతావరణాన్ని వర్ణించే అంశాలు ఉంటాయి. తరువాత ఐదు పాశురాలు గోదాదేవి తన చెలులతో కలిసి చేసిన దేవాలయ సందర్శనను వివరిస్తాయి. భగవంతుడిని నిద్ర మేల్కొలపడానికి ఆండాళ్ సుప్రభాతాన్ని ఆలపిస్తుంది. చివరి తొమ్మిది పాశురాలు భగవద్విభూతిని వర్ణిస్తాయి. చిట్టచివరి పాశురంలో గోదాదేవి, తను విష్ణుచిత్తుని కుమార్తెనని, ఈ ముప్పై పాశురాలు తాను రచించి పాడానని, ఎవరైతే వీటిని భక్తితో గానం చేస్తారో వారికి భగవత్కృప తప్పక కలిగి తీరుతుందని ఉద్ఘాటిస్తుంది. విష్ణుచిత్తుల వారికి, ధనుర్మాసం చివరి రోజు ముందు రాత్రి, శ్రీ రంగనాథుడు కలలో కనిపించి గోదాదేవిని సాలంకృతంగా కన్యాదానం చేయమని ఆదేశిస్తాడు. ధనుర్మాసం చివరి రోజున శ్రీ రంగనాథుడు కోరిన విధంగా, గోదాదేవిని సాలంకృతంగా కన్యాదానం చేసి వివాహం జరిపించాడు. కళ్యాణం జరిగిన వెంటనే, గోదాదేవి శ్రీ రంగనాథునిలో లీనమై పోతుంది. ధనుర్మాసంలో బ్రాహ్మీ ముహూర్తంలో అంటే తెల్లవారుజామునే నిద్రలేచి స్నానమాచరించి, శ్రీమహావిష్ణువును ఆవు పాలు, కొబ్బరి నీళ్లు మొదలగు పంచామృతాలతో అభిషేకం చేసినట్లయితే స్వామి కటాక్షం లభిస్తుంది. ధాన్యలక్ష్మి ఇంటికి చేరే సమయం కూడా ధనుర్మాసమే.

## పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 15 :** అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రాణాలను కూడా ఫణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన అమరుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం 1952 అక్టోబరు 19న మద్రాసు నగరంలోని సాంబమూర్తి ఇంట్లో ఆమర ణ దీక్ష చేపట్టి డిసెంబరు 15న ఆరోగ్యం క్షీణించి మరణించారన్నారు. ఆయన మరణానంతరం తెలుగు రాష్ట్రంలో ఎగిసిపడిన ఉద్యమాలు ఉధృతం కావడంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో కె.వి.మాధవరావు, డీటీ ఎం.వి.వి. భానుకుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభినవ థియేటర్ అధినేత కొర్లపాటి తాతయ్య మృతి



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 15:** గ్రామీణ ప్రాంతమైన అంబాజీపేట లో అభినవ టూరింగా టాకిస్ ను స్థాపించి అందరికి సుపరిచితులుగా తమ్మయ్య అనే తాతయ్య అంబాజీపేట లో ఆయన స్వగృహంలో సోమవారం మృతి చెందారు. సినిమా చూడటాని వచ్చే ప్రేక్షకుల అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ అందరు తాతయ్యగా పిలిచేవారు. ఆణిముత్యాలైన పాత చిత్రాల ప్రదర్శన లో థియేటర్ సౌండ్ సిస్టమ్ కు అధిక ప్రాధాన్యత నిస్తూ ఎప్పటికీ అప్పుడు మార్పులు చేసుకుంటూ ప్రేక్షకులకు ఆనందగా సినిమాలు చూసేందుకు మార్పులు చేసావారని అందరూ నోటిమాటగా నిలిచేది. ఆయనకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణంతో గ్రామంలోని సినీ ప్రేక్షకులతోపాటు గ్రామస్తులు ఘనంగా నివాళు లర్పించారు.

## నూనె గింజల సాగు లాభదాయకం



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 15 :** నూనె గింజలు సాగు రైతులకు అన్ని విధాల లాభదాయకమని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఇంజేటి సుధీర్ కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. సీతారామశర్మ అన్నారు. మండల పరిధిలోని వాలుతిమ్మాపురం గ్రామం రైతు సేవా కేంద్రం వద్ద షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా నూనె గింజల పంటలపై సోమవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెద్దాపురం ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సైనం బుల్లెమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంల శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్లో డిమాండ్ ఉన్న నూనె, వేరుశనగ పంటలను పండించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. నువ్వుల పంటలో వచ్చే పిల్లోడి (వెర్రి తెగులు) అనే వ్యాధి నివారణకు రసం పీల్చే పురుగులను నివారించే ఇమిడాక్లోప్రిడ్, అసటమాప్టిడ్ లాంటి మందులు వినియోగించడం ద్వారా అరికట్టవచ్చని చెప్పారు. విత్తన శుద్ధి చేయడం ద్వారా నువ్వులలో వచ్చే చాలా సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నల్లి దైవ కుమార్, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, ఏఈవో ప్రసాద్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ద

## రబీలో సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు...



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 15**:కాట్రేనికోన మండలంలో త్వరలో మొదలుకానున్న రబీ సీజన్ కు సంబంధించి శివారు ఆయకొట్టుకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని నీటి సంఘం డిసి చైర్మన్ ఆకాశం శ్రీనివాస్ తెలిపారు. పల్లంకురు ప్రధాన పంట కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు .సుమారు పది రోజులుగా మురమళ్ళ నుంచి ఈ పనులు ప్రారంభించామన్నారు. పల్లంకురు డాం సెంటర్ వరకు గుర్రపు డెక్క తొలగింపు చేపడతామన్నారు . ప్రధాన కాలువను అనుకుని ఉన్న ఎన్.కొత్తపల్లి కందికుప ,పల్లం దొంతికుర్రు తదితర కాలువల్లోనూ ఈ పనులు చేయిస్తామని ఆయన తెలిపారు...

## సిటీ వైసీపీ నుంచి కోటి సంతకాల సేకరణ పెట్టెలు తాడేపల్లి కు చేరవేత

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,16 డిసెంబర్ :**మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, సంతకాల సేకరణ పెట్టెలు జిల్లా పార్టీ కార్యాలయం నుండి తాడేపల్లి పార్టీ కార్యాలయంనకు సోమవారం తరలించారు. సిటీ పార్టీ కార్యాలయం నుండి బొమ్మూరు ప్రెసిడెంట్ కార్యాలయం వరకు మార్గాని భరత్ ఆధ్వర్యంలో వెల్లువెత్తిన జగనన్న సైన్యం సుమారు 500 వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు పార్టీ శ్రేణులు, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం సంతకాల సేకరణ పత్రాలను పంపించారు.
తొలుత మోరంపూడి జంక్షన్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీగా వెళ్ళి జిల్లా పార్టీ కార్యాలయం కు చేరుకుని తదనంతరం సంతకాల సేకరణ పత్రాల వాహనాన్ని కొవ్వూరు రోడ్ కం రైలు వంతెన వరకు ర్యాలీ సాగింది. ఈ సమావేశంలో భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజల నుండి కూడా వ్యతిరేకత సుస్పష్టంగా కనపడుతుందన్నారు.



సుమారు 50,000 పత్రాలను సిటీ లోని ప్రజలతోనే సంతకాలు చేయించామని, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సంతకాలు చేశారని తెలిపారు.ఈ నెల 18 వ తేదీన జగన్ గవర్నర్ ను కలుస్తారని ఈ కోటి సంతకాల పత్రాలను అందచేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరనున్నట్టు భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాజులూరుకు రూ.16 కోట్ల రోడ్ల నిధులు - ఎన్డీఏ కూటమి



పాత్రికేయుల సమావేశంలో వెల్లడి

**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కాజులూరు గ్రామంలోని కూటమి పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రికా మిత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కోన సీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ రామచంద్రపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కూటమి నాయకులు కొనియాడారు.గత 18 నెలల కాలంలో రామచంద్రపురం నియోజకవర్గానికి మొత్తం రూ.155 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం మంత్రి సుభాష్ అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. ఇందులో భాగంగా కాజులూరు మండలానికి ప్రత్యేకంగా సుమారు రూ.16 కోట్ల నిధులు కొత్త రోడ్ల నిర్మాణానికి కేటాయించడం మండల ప్రజానీకానికి ఎంతో మేలు చేకూర్చిందని హర్షం వ్యక్తం చేశారు.గొల్లపాలెం%-%కుయ్యేరు రోడ్డు పనులు కూడా మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నాలుగు నెలల వ్యవధిలోనే పూర్తవుతాయని నాయకులు వెల్లడించారు. అభివృద్ధి జరుగుతున్న క్రమంలో "కాచిన చెట్లకే రాళ్ల దెబ్బలు" అన్న చందంగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శిస్తూ, వైసీపీని కూటమి నాయకులు తీవ్రంగా దుయ్యబట్టారు.ఈ సందర్భంగా తెలుగుదేశం మండల క్లస్టర్ ఇన్‌చార్జి వనుం వీరబ్రహ్మం మాట్లాడుతూ, కాజులూరు మండలానికి రూ.15.9 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నారని పేర్కొంటూ కూటమి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కుయ్యేరు రోడ్డు పనులు కూడా త్వరలో పూర్తి కానున్నాయని అన్నారు.జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ, గత 18 నెలల్లో రామచంద్రపురం నియోజకవర్గానికి రూ.155 కోట్ల నిధులు మంజూరు కావడం గర్వకారణమన్నారు. అందులో భాగంగా కాజులూరు మండలానికి రూ.16 కోట్ల మేర నిధులు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, బీజేపీ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జనసేన ప్రసార కమిటీ అధ్యక్షులు చోడిశెట్టి శ్రీనివాస్, యాళ్ల రవికుమార్, సొసైటీ అధ్యక్షులు యాళ్ల వెంకటరమణ, డీసీ లకాని కృష్ణ చైతన్య,నీటి సంఘం అధ్యక్షులు యాళ్ల సత్యనారాయణ, వార్డు సభ్యులు పడాల పాండురంగ, యాళ్ల సత్తిబాబు, కూటి రంజిత్ కుమార్, జనసేన గ్రామ అధ్యక్షులు కమిడి వీరబాబు, జగన్నాథ వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పుల్లెపు నానితో పాటు అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ 5 జి ఫోన్లు పంపిణీ చేసిన ఎం ఎల్ ఏ ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్16:**స్థానిక రుడా కార్యాలయంలో సిటీ నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 165 స్మార్ట్ 5 + ఫోన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరాలను దాదాపుగా నెరవేరుస్తున్నారు. గత ప్రభుత్వంలో 50 రోజులు రోడ్ ఎక్కి ధర్నాలు చేసినా పట్టించుకోలేదని ఆయన అన్నారు. గ్రాడ్యుటి అమలు చేస్తున్నామని , చనిపోయిన వారికి మట్టి ఖర్చులను ఇస్తున్నామని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగనవాడీలుగా మార్చామన్నారు. అన్ని అంగన్వాడీ సెంటర్లో మరుగుదొడ్లు, త్రాగడానికి మంచినీళ్లు, పిల్లలు చూడ్డానికి ఒక టీవీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు.. కొత్త యూనిఫామ్ కూడా అందిస్తున్నామన్నారు.



వంట చేసేటప్పుడు ఇబ్బంది పడకూడదని నాణ్యమైన నూతన వంట పాత్రలు... కరెంటు స్టవ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు .గ్యాస్ స్టవ్ తో ఇబ్బంది కలుగుతుందని కొంతమంది చెప్పిన మేరకు అవసరానికి ఉపయోగపడుతుందని కరెంట్ స్టవ్ ఇవ్వడం జరిగిందన్నారు. చాలా యాప్ ల వల్ల ఇబ్బంది పడుతున్నారని కేంద్రంతో మాట్లాడి యాప్ లను కూడా తగ్గించామన్నారు. కొత్తగా 5జి నెట్వర్క్ తో ఉన్న స్మార్ట్ ఫోన్ లను ఇచ్చామన్నారు. పిల్లలకు చదువులతో పాటు, ఆటపాటలు, ఆరోగ్యం, శుభ్రతను కూడా నేర్పించాల్సిన బాధ్యత పెరిగిందన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, మంచి చేస్తున్న చంద్రన్న ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు

## చింతలూరు కాలువ పరిశుభ్రతకు చర్యలు.

నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 15:**చింతలూరు నుండి వెదురుమూడి వెళ్ళే పంట కాలువ పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం పనులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తన సొంత నిధులతో భారీ ప్రోక్లైన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు పూర్తిస్థాయిలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశుభ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. దీని సారాంశం ప్రకారం రైతాంగానికి ఏటువంటి ఆటంకం కలుగకుండా సాగునీటిని అందించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదల కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు నీటి సంఘ ప్రతినిధులు ఎదుర్కొంటున్నట్లు ఆర్డీవోకు శ్రీనివాస్ వివరించానన్నారు. గత ఏడాది కాలంలో పంట కాలువల పరిశుభ్రతకు వెచ్చించిన మా సొంత నిధులు విడుదల చేయాలని ఆర్డీవోకు వివరించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని జిల్లా కలెక్టర్ దఅష్టికి తీసుకొని వెళ్లి పాత బకాయిలతో పాటు కొత్త నిధులు విడుదలకు కఅషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రాబోయే కాలంలో స్థానిక ప్రజలు గఅహ ఉపకారణ ద్వారా వచ్చే చెత్తను పంట కాలవలో వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే స్థానిక ప్రజలు కూడా సహకరిస్తూ ఈ డస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 73వ వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు కు నివాళులు అర్పించిన నాయకులు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 15.**ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అశువులు బాసిన పొట్టి శ్రీరాములు గారి 73 వ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళు లర్పించారు.
తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి
పంచాయతన క్షేత్రం వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించవారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్
గొర్రెల శ్రీధర్,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్, కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్ ,ముప్పిడి రమేష్,పట్నాల రాంపండు. ఎరుబండి సతీష్.తిరుమల రావు. రాము.పులవర్తి మల్లికార్జున రావు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు అశువుల బాసిన తీరు మరువరానిదని తెలుగువారు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన వ్యక్తి అని ఇరువురు తెలియజేశారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com